# సత్యవాక్కు

## THE WORD OF TRUTH



### క్రైస్తవ మాస పత్రిక

# మీకొక సదవకాశము!

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న "సత్య వాణి" యను రేడియో కార్యక్రమముద్వారా లక్షలాది ప్రజలు గొప్ప ఆత్మీయ మేలులను పొందియున్నారు. మరికొందరు మేము ప్రచురించిన తెలుగు పుస్తకములద్వారా మేలు పొంది యున్నారు.

మీరు బైబిలు సత్యములను సులువుగా గ్రహించు నిమిత్తము మేము ముద్రించిన సత్యవాణి రేడియో ప్రసంగములు, తదితర పుస్తకములు 15 రకములు మావద్ద ఉన్నవి. అవియేగాక రాబోవు రెండు సంవత్సరములలోను సత్యవాక్కు మాసపత్రికను మీరు క్రమముగా పొందవలెనంటే ఈ దిగువ చిరునామాకు రూ. 15/- లు మాత్రము పోస్టేజీ ఖర్చులకు పంపించి మీ పేరు నమోదు చేయించుకొనండి! మీ యింటిలో ఒక మినీ క్రైస్తవ గ్రంథాలయాన్ని తెరవండి!!

**SATYA VANI**
(P.O. Box 80) Sambhamurthi St.
KAKINADA-533 004

గమనిక :- మీరు M.O. పంపునప్పుడు, మాకు ఉత్తరములు వ్రాయునప్పుడు, మీ అడ్రసులో మార్పు కలిగినప్పుడు మీ సత్యవాక్కు నంబరును మాకు తెలియ జేయండి. ఇది అత్యవుసరం!!

Razan Electric Press, Kakinada.

# సత్యవాక్యం

## THE WORD OF TRUTH

P.O. Box 80, KAKINADA, A.P. 533001

Phone : 0884-73722

Editor : J.C. CHOATE

Managing Editor : JOSHUA GOOTAM

Pleading for Restoration of First Century Christianity

సంపుటి 13 డిశంబరు 1992 సంచిక 5

# సంపాదకీయము

## ఎక్కడైనా సత్యం సత్యమే

## ( The Truth is the Same Everywhere )

అమెరికాలో బోధింపబడుచున్న సువార్త భారతదేశంలోను, ఇండోనేషియాలోను, యితర దేశాల్లోను అంత క్రియాజనకం కాదని కొందరు చెబుతు యుంటారు. మరీ ముఖ్యంగా అది స్థానిక భాషలోనికి తర్జుమా చేయబడితే మరీ సన్నగిల్లిపోతుందంటారు. నిజమే, స్థానికులే సువార్తను వారి భాషలో బోధించగలిగితే చాల బావుంటాది. స్థానికులే వ్యాసాలు వ్రాయగలిగితే ఇంకా బావుంటాది. అయితే ఈ లోకంలో సత్యం ఎక్కడ బోధింపబడినా సత్యమే. ఏ యితర భాషలలోనికి తర్జుమా చేసినా సత్యం సత్యమే. యిది కానియెడల బైబిలు కొన్ని ప్రాంతాలలో అసలే పనికిరాదు. ఏ యితర భాషలోనికి తర్జుమా చేయడం వ్యర్థం. యితర భాషలు మాట్లాడే వారితో తర్జుమా దారునిద్వారా సంభాషణ చేయడం

అసాధ్యమైతే రాజకీయవేత్తలు పనికిమాలిన వారవుతారు. అంతే కాదు లోకవ్యాప్తంగా జరుగు వ్యాపారం అంతా స్థంభించిపోతాది.

క్రీస్తు మార్గాన్ని బోధించుటకు వచ్చేసరికి స్థానిక సాంస్కృతికి అనుగుణంగా మన పాఠాలు మార్చుకోవాలని కొందరు చెబుతు యుంటారు. నీవు ఆరాధన చేసేటప్పుడు కుర్చీలోగాని, బెంచిమీదగాని నేలమీదగాని కూర్చోవచ్చు నిజమే, నీవు చెప్పులతోను, అవి లేకుండాగాని ఆరాధించవచ్చు. అయితే ఆరాధనలోనికి స్థానిక వాద్యములను మాత్రం తీసికొని రాకూడదు. అట్లయితే దేవుని అనుగ్రహం నీకు వుండదు. నీవు ఏస్థానంలో యుండి ఆరాధించినా, సత్యారాధనకు కలుపుటగాని, తీసివేయుటగాని చేయకుండా దేవుని కంగీకార యోగ్యముగా నీవు ప్రపంచంలో ఎక్కడైనా ఆరాధించవచ్చు ననునది వాస్తవం.

క్రీస్తు సమరయ స్త్రీని ఒక బావివద్ద కలిసారు. ఆమె నీరు చేదుకోడానికి అక్కడికి వచ్చింది. యేసుప్రభువు కూడ జీవజలము లను గూర్చి ఆమెతో సంభాషించగా, "అప్పుడా స్త్రీ - అయ్యా నీవు ప్రవక్తవని గ్రహించుచున్నాను. మా పితరులు ఈ పర్వతమందు ఆరాధించిరి గాని ఆరాధింపవలసిన స్థలము యెరూషలేములో ఉన్న దని మీరు చెప్పుదురని ఆయనతో అనగా యేసు ఆమెతో ఇట్లనెను - అమ్మా ఒక కాలము వచ్చుచున్నది, ఆ కాలమందు ఈ పర్వతము మీదనైనను యెరూషలేములోనైనను మీరు తండ్రిని ఆరాధింపరు, నా మాట నమ్మము, మీరు మీకు తెలియని దానిని ఆరాధించు వారు, మేము మాకు తెలిసిన దానిని ఆరాధించువారము; రక్షణ యూదులలోనుండియే కలుగుచున్నది, అయితే యథార్థముగా ఆరా ధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది; అది ఇప్పుడును వచ్చేయున్నది; తన్ను ఆరాధించు

వారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు. దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధించవలెను" (యోహాను 4:19-24).

యేసు ఈ స్త్రీతో యేమి చెప్పుచున్నాడు? ఆత్మతోను, సత్యముతోను ఆరాధన యున్నంత కాలము ఎక్కడ ఆరాధించినా పరవాలేదని ఆయన చెప్పుచున్నాడు. ఆత్మతో అనగా ఆరాధనలో ఒకని మనస్తత్వము, గ్రహణశక్తి, భక్తి భావములు మొదలైనవి. సత్యముతో అనగా దేవుని సత్యవాక్యముతో సమన్వయించి యుండాలని యర్థము. ఒకడు సజీవుడైన దేవుని ఆరాధించాలంటే ఆయారాధన ఆత్మతోను సత్యముతోను ఉంటే, అతడు ఏ ప్రదేశములో యుండి ఆరాధించినా అది దేవుని కంగీకారయోగ్యమైనదే.

'స్థానిక నైతిక విలువలను' గూర్చి చెప్పేవారు లేకపోలేదు. అంటే ఒక దేశంలో ఒకటి మంచిదైతే మరో దేశంలో అది చెడ్డదని వారి భావం. నీవు జరిగించింది రైటో కాదో యనునది నీవెక్కడున్నావో, ఎప్పుడున్నావో, ఎవరితోనున్నావో అను వాటిపై ఆధారపడి యుంటాదని వారి భావం. అయితే ఈ లోకంలో ఎక్కడున్నా సత్యం సత్యమే యని మరల చెబుతాను. ఏదైనా సంగతి తప్పయితే, అది ఎక్కడైనా తప్పే, ఎప్పుడైనా తప్పే, ఎవరుచేసినా, చెప్పినా తప్పే. తప్పు తప్పే !

ఎక్కడైనా సత్యం సత్యమే. సువార్త లోకం అంతటా ప్రకటించబడాలని క్రీస్తు చెప్పారు. దాన్ని నమ్మి బాప్తిస్మం పొందిన వారు రక్షించబడతారు (మార్కు 16 : 15, 16). మానవుడు ఈ లోకంలో ఎక్కడున్నా ఒకేఒక్క సంఘం ఉన్నది, అది ప్రభువు సంఘము (మత్తయి 16:18). ఆరాధననుగూర్చి గాని, క్రైస్తవ జీవితమునుగూర్చి గాని, మరణాన్నిగూర్చి గాని లేదా ప్రభువుయొక్క

రెండవ రాకడను గూర్చి గాని లేదా ఇంకేదైనా ఆత్మీయాంశమును గూర్చి గాని తెలుసుకోవాలంటే మనలను నడిపించే ఒకే ఒక్క మార్గదర్శి దేవుని గ్రంథమైన బైబిలు మాత్రమే. సత్యములోని సౌందర్యం యేమంటే సువార్తను గూర్చి, దేవుని చిత్తాన్ని గూర్చి, క్రైస్తవ్యాన్ని గూర్చి అది లోకమందంతటా చెప్పేది ఒక్కటే. ఒక దేశంలో ఒకలాగ, మరో దేశంలో ఇంకోలాగ అది బోధిస్తే, లేక మనం చేస్తే, ఎంత గందరగోళంగా యుంటాదో గదా! మన తండ్రియైన దేవుడు ఒక్కడే, ప్రభువు ఒక్కడే, ఆత్మయు ఒక్కటే, సంఘము ఒక్కటే, జీవించే విధానం ఒక్కటే, మానవు లందరి నిరీక్షణ ఒక్కటే.

మనం ఎవరి మధ్య పని చేయుచున్నామో వారి మత సంబంధమైన భావాలు తెలుసుకోవడం మంచిదే. అయితే ఆయా దేశాలకు, సంస్కృతికి సరిపడే లాగున బైబిలును మళ్ళించి బోధించాలనేది బుద్ధిహీనత. బైబిలు నిచ్చుటలో దేవునినే శంకించినట్లవుతాది.

—o—

## సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను

## (I am not ashamed of the Gospel)

సువార్త అనగా మంచి వార్త, మంచి కబురు, ఈ సువార్తలో మన ప్రభువైన యేసుయొక్క మరణము, సమాధి, పునరుత్థానములు బహు బలముగను, శక్తివంతమైన భావ ప్రదర్శనతోను కూడియున్నవి (1 కొరింథీ 15:1-4). ప్రభువుయొక్క బోధలనుగూర్చియు, బైబిలును గూర్చియు దీనియొక్క విపులమగు నిర్వచనమై యున్నది. ఈ సువార్తను గూర్చి ముందుగా ఎరిగినవాడై ప్రవక్తయైన యెషయా ఈ సువార్తను ఎవరు నమ్ముదురు! అని అడుగుచున్నాడు. మేము తెలియ

చేసిన సమాచారము యెవడు నమ్మెను (యెషయా 53:1). మేము సువార్తను నమ్మితిమి. ఈ సువార్తనుగూర్చి మేము సిగ్గుపడము. మేము దీనిని ప్రచురము చేతుము. అట్టి ప్రచురణ మన రక్షణను గూర్చిన బాధ్యత. ఈ సువార్తనుగూర్చి యెన్నడు నేను సిగ్గుపడను అనుటకు గల కారణములను ఈ దిగువ తెలియజేయుచున్నాను.

## శుభ సమాచారము (Glad Tidings)

మంచి విషయములను గూర్చిన సందేశము గనుక సువార్తను గూర్చి నేను సిగ్గుపడను. ఉత్తమమైన వాటిని గూర్చిన సువార్త ప్రకటించువారి పాదములెంతో సుందరమైనవి (రోమా 10 : 15).

సువార్త మంచి వార్త. ఎందుకనగా వివరించుటకు వీలుకాని ప్రశ్నలన్నిటికి యిందు సమాధానము లున్నవి. మానవుడు యెచ్చట నుండి కలిగెనో (ఆది కా. 2:7), అతడు యెచ్చటికి పోవుచుండునో (హెబ్రీ 9 : 27; మత్తయి 25:46), అతడు యిచ్చట చేని కొరకుండెనో (ప్రసంగి 12:13-14), ఇవి యన్నియు సువార్తలో గల భాగములు, అంశములునై యున్నవి. యూదుల కిది శుభ వర్తమానము (మత్తయి 10 : 6). అన్యులకు కూడ ఈ సువార్త శుభ సమాచారమే (మత్తయి 28:18-20). నిజముగా సువార్త అందరికి మంచి వర్తమానమే (రోమా 3 : 23; 6 : 23).

## అందరికీ ఒక్కసారే యిది బయలుపరచబడెను ( Once for all Delivered)

పరిశుద్ధు లందరికీ ఒక్కసారే యిది బయలుపరచబడెను గనుక

సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను (యూదా:3). యేసు క్రీస్తు నిన్న నేడు ఒక్కటేరీతిగా యున్నాడు, అవును యుగయుగములకును ఒక్కటేరీతిగా యుండును (హెబ్రీ 13:8). అదేరీతిగా ఆయనను గూర్చిన సువార్తయును గలదు. ఆకాశమును, భూమియు గతించును గాని నా మాటలు యేమాత్రమును గతింపవు (మత్తయి 24:35).

ఒక మనుష్యుడు దేవుని కృపను బట్టి తనకు కలిగిన అనుభవము ద్వారా తన చిన్న వయసులోనే (**ten years**) బాప్తిస్మమునకు ముందుగనే తాను రక్షింపబడితినని భావించుకొనుచుండెను. అయితే తన భార్య బాప్తిస్మము పాపపరిహారము కొరకైనదే యని చెప్పుచూ తన భర్తను అందుకు ఒప్పించుటకు యత్నించుచుండెను. సువార్తలనుండి బాప్తిస్మమును గూర్చిన అనేక వాక్యములను ఆమె ఎత్తి చూపుచు తెలియబరచుచుండెను. ఒకనాటి రాత్రి అతడు, "దేవా! నేను రక్షింపబడితినను నిశ్చయతను నాకనుగ్రహింపుమని" ప్రార్థించెను.

మరొకనాటి రాత్రి ఒక దూత తన పడక చివర కూర్చుండి "నీవు రక్షింపబడితివని" తనతో చెప్పినట్లు అతడు కల కనెను.

ఆ ఉదయముననే అతడు యెంతో సంతోషముతో వంట గదిలోయున్న తన భార్య దగ్గరకు వెళ్ళి, నేను నా రక్షణ విషయములో మార్కు 16:16; అ.కా. 2:38 వాక్యములను నీవు చదివి వినిపించినపుడు నాకు సందేహము కలిగి ప్రార్థించగా దూత నాకు కలలో కనబడి "నేను రక్షింపబడితినని" నాకు చెప్పెను. కనుక యిప్పుడు నేను నిజముగా రక్షింపబడితినని నాకు నిశ్చయత కలిగెనని చెప్పెను.

అప్పుడామె తన బైబిలు నుండి ఈ వాక్యము చదివి వినిపించెను. "మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైననూ, పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవును గాక" (గలతి 1:8).

ఈ జవాబుతో అతడు చాల నిరాశపడి కోపోద్రిక్తుడై వెడలి పోయెను. ఆ సాయంకాలము ఒక సువార్త కూటములో కలిగిన ఆహ్వానమునకు అతడు ప్రతిస్పందించెను. అతనికి యిపుడొక క్రొత్త తలంపు కలిగెను. ఎవరికిని, చివరకు దేవదూతలైనను సువార్తను మార్చుటకు అధికారము లేదనే విషయమును అతడు గ్రహించి, దాని నంగీకరించెను.

## హిత బోధ (Sound Doctrine)

సువార్తనుగూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఎందుచేత ననగా అది హిత బోధ (1 తిమోతి 1:10-11; 4:6; 6:3; 2 తిమోతి 1:13). దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నదని పౌలు చెప్పు చున్నాడు (2 తిమోతి 3:16-17).

సువార్త ఆత్మ క్షేమాభివృద్ధి కొరకు తగిన సలహాల నిచ్చును. పవిత్రమును పరిపూర్ణములైన స్వాతంత్ర్యము నిచ్చును. అయితే స్వాతంత్ర్యము నిచ్చు సంపూర్ణమైన నియమములో తేరి చూచి నిలకడగా యుండు వాడెవడో వాడు విని మరచువాడు కాక, క్రియను చేయువాడై యుండి తన క్రియలో ధన్యుడగును (యాకోబు 1:25).

## రక్షించుటకు శక్తి గలది (Powerful to Save)

సువార్తనుగూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఎందుచేత ననగా అది రక్షించుటకు శక్తి గలది. "సువార్తను గూర్చి నేను సిగ్గు పడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతి వానికి, మొదట

యూదునికి, గ్రీసు దేశస్థునికి కూడ రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది. ఎందుకనిన నీతిమంతుడు విశ్వాస మూలముగ జీవించునని వ్రాయబడిన ప్రకారము విశ్వాస మూలముగ అంతకంతకు విశ్వాసము కలుగునట్లు దేవుని నీతి దానియందు బయలు పరచబడు చున్నది (రోమా 1:16-17). బైబిలు శక్తిగలదని యింకను తెలియ పరచబడుచున్నది (యిర్మియా 23:29; హెబ్రీ 4:12; 1 కొరింథి 1:18). దేవుడే ఈ పరిశుద్ధ గ్రంథమునకు కర్తయై యున్నాడు. నిష్ఫలముగా అది నా యొద్దకు మరలక అది నాకు అనుకూలమైన దాని నెరవేర్చును (యెషయా 55:11).

## అంగీకరింపదగిన యదార్థము (Enduring Truth)

సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఎందుచేతనగా అది అంగీకరింపదగినట్టి యదార్థము. నన్ను నిరాకరించి నామాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును (యోహాను 12:48). ఆకాశమును, భూమియు గతించును గాని నామాట లేమాత్రమును గతింపవు (మత్తయి 24:35).

## జీవమునకు నడిపించును (Leads to Life)

సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఎందుచేతననగా అది జీవమునకు నడిపించును. క్రీస్తు యేసు మరణమును నిరర్థకము చేసి జీవమును, అక్షయతను సువార్తవలన వెలుగులోనికి తెచ్చెను (2 తిమోతి 1:10). సువార్త పరలోక జీవము (యోహాను 6:44-45, 63) కలుగజేయును.

సువార్తకు విధేయులు కానిచో దాని వలన కలుగు ఫలితము

శూన్యమే. సువార్తను విని, దానిని నమ్మి దానిద్వారా నీ జీవితము మార్చబడినచో సువార్తనుగూర్చి సిగ్గుపడువాడవు కావని నిశ్చయమగును. యేసుప్రభువు సువార్త బోధలో దేవుని కుమారునిగ ఆయనను ఒప్పుకొనవలెను. "మనుష్యుల యెదుట నన్ను ఒప్పుకొనువాడెవడో పరలోకమందున్న నా తండ్రి యెదుట నేనును వానిని ఒప్పుకొందును. మనుష్యుల యెదుట యెవడు నన్ను యెరుగననునో వానిని పరలోకమందున్న నా తండ్రి యెదుట నేనును ఎరుగనందును" (మత్తయి 10:32-33). ఈ సందర్భముగ నీవు బాప్తిసము పొందినచో సువార్తకు మూలాధారమైనట్టి క్రీస్తు యేసుయొక్క మరణము, సమాధి, పునరుత్థానములను నీవు ప్రత్యక్షపరచి రక్షణ పొందగలవు. "క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మన మందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతోకూడ పాతిపెట్టబడితిమి" (రోమా 6:3-4).

—గ్లెన్ బెల్.

—o—

## యోసేపు

( గత సంచిక తరువాయి )

### ముఖ్య గమనిక

బాల్యమునుండి యోసేపుయొక్క సత్ ప్రవర్తన దైవ భక్తి, తలిదండ్రులకు విధేయత, అతని అభివృద్ధి, తలిదండ్రుల మన్నన మొదలైనవి చూస్తున్న సహోదరులు యోసేపును సహించలేకపోయారు.

"అతని మీద పగపట్టిరి". "అతని మీద మరీ పగపట్టిరి". అక్కడితో ఆగక "మరింత పగ పట్టిరి".

ఎంత విచారం! తల్లులు వేరైనా తండ్రి ఒక్కడేగా ఎందుకీ పగ? యోసేపు ప్రాణాన్ని వంచించనెంచి విదేశీయులకు అమ్మి వేయుటా? అయ్యో ఎంత మోసము? తమ క్షేమముకోరి వెళ్ళిన సహోదరునిమీదే ఇంత విషప్రయోగమా? నిజానికి యోసేపు బ్రతుకును అంతటితో అంతమొందించుట వారి తరమా? యోసేపు చచ్చాడని తమతండ్రిని నమ్మించగలిగారు గాని, పరమ తండ్రిని నమ్మించి తమ పగ తీర్చుకొనగలరా?

అవును నేటి దినాల్లో కూడ సత్యవర్తనులైన సద్బోధకులను, వారి సమర్పణ జీవితాన్ని అభివృద్ధికరమైన పరిచర్యను పదుగురులో గల పలుకుబడిని చూచి సహించలేక పగబట్టి, వారిపై తమ నాలుకలను ఆడించి అబద్ధాలు కల్పించి, తమ కలములను కదిలించి కల్ల మాటలు వల్లించి విదేశీయులకు అమ్ముకొని బ్రతుక నాశించినవారు ఎందరు లేరు?

అయితే వారి అహంకారము ఎంతకాలము నిలిచియుండును! తండ్రిని తమ మోసపుమాటల్లో ఎంతకాలము కప్పి దాచగలరు? కొంచెం కాలం శ్రమ. సత్యం విజయం పొందింది అనుట ఎంత నిజము! తుదకు యోసేపే తమకు దిక్కై ఆపదలో ఆదుకొని అన్నం పెట్టిన సోదరుడైనాడు. విసర్జించిన రాయి మూలకు తలరాయి అయింది.

పోతీఫరు ఇంటిలో నమ్మకంగా సేవ చేస్తున్న యోసేపు తన యజమాని మన్నన పొందుచూ అభివృద్ధి పొందుట చూస్తున్న ఆ యింటి సిబ్బందికి, తోటి సేవకులకు యోసేపుపట్ల గౌరవము ఏర్పడిం

ంటారా? తల్లులు వేరైనా ఒక్క తండ్రి కుమారులే యోసేపును చూచి ఓర్వలేక చిత్రహింసలను సృష్టించి యుండగా ఈ పొరుగు వారు యోసేపు మంచితనాన్ని మన్నించగలరా?

ఆహా ఎంత విచారము! అయినను దుర్నీతికి ఉన్న మద్దత్తు కొంతకాలము మట్టుకే గాని నిస్సహాయకుడుగా కనబడినను నీతిమంతునికి గల మద్దత్తు నిత్యము నిలిచే సత్యదేవుని సన్నిధిలో సాక్ష్యార్థముగా కనబడుచుండును.

పోతీఫరు భార్య తన నీచబుద్ధితో యోసేపు పైవస్త్రాన్ని లాగగలిగింది గాని, రాజు సన్నిధిలో నిలిచిన యోసేపు మెడలోని బంగారు హారమును కదపగలదా?

ఇపుడు యోసేపు ఒక కుటుంబములో కాదు దేశానికే సర్వాధిపత్యం వహించిన అధికారిగా నిలిచాడు. అప్పుడు నిరీక్షణగలవాడై సంతోషించుచు, శ్రమలయందు ఓర్పు గలిగి ప్రార్థన యందు పట్టుదల కలిగి తాను నమ్మిన జీవముగల దేవుని సేవించుచున్న యోసేపు పట్ల దేవుడు తాను చేసిన వాగ్దానములను నెరవేర్చక ఉండునా?

“అప్పుడు క్రీస్తు యేసునందు సద్భక్తితో బ్రతుక నుద్దేశించు వారందరు హింస పొందుదురు”. “లోకములో మీకు శ్రమ కలుగును, అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించి యున్నాను”. “విశ్వాసమును బట్టి యాకోబు అవసానకాలమందు యోసేపు కుమారులలో ఒక్కొక్కని ఆశీర్వదించి తన చేతికర్ర మొదలు మీద ఆనుకొని దేవునికి నమస్కారము చేసెను” (హెబ్రీ 11:21).

యోసేపును ఆదరించిన దేవుని ఆదరణ మనతో ఉండును గాక.

—పాల్ గూటం, గొల్లవిల్లి-533 222.

# బుద్ధి కలుగునట్లు జాగ్రత్తగ యుండుము

## ( Be Careful...It makes sense )

నీ జీవితమునకు దేవుని వాక్యమైన, బైబిలు నాయకుని వంటిది, అందు వేరు, వేరు మనుష్యులను, వేరు, వేరు పుస్తకములు వ్రాయుటకు దేవుని ద్వారా ఉపయోగించుకొన బడిరి. మనుష్యులు వారి సమస్యలను పరిష్కారము చేసికొనుటలో సహాయము చేయకుండ యుండునట్లు దేవుడు వారిని సృజింపలేదు. అట్లు తలంచిన అది జ్ఞానము కాదు. నీవు ప్రభువైన యేసునందు నమ్మిక యుంచినట్లయిన నీవు జీవించునట్లు ఆయన కొన్ని నియమములను యేర్పాటు చేసెననికూడ నమ్ముదువు. తప్పు, ఒప్పులను గూర్చిన సందేహములు గాని, అనుమానములు గాని నీకు కలుగునట్లు ప్రేమగలిగిన పరలోకపు తండ్రి నిన్ను విడువలేదు. ఆయన విడిచిపెట్టెనా? నీవు సంతోషముతో జీవించుట తెలిసికొనునట్లు ఆయన నిన్ను చేయును. ఆయన నియమము లన్నియు బైబిలు గ్రంథము నందు గలవు.

పుస్తక రూపములో ఈ దినములలో యుండిన రీతిగా బైబిలు యిది వరకు ఉండి యుండలేదు. కాగితపు చుట్టలలాంటి వాటిపై, వ్రాయబడి ఒక రిబ్బన్ వంటి దానితో కట్టబడి యుండినది. ఆ కాగితము ఊడిపోకుండా జంతు చర్మమునకు అతుకబడి యుండేవి. ఇది పరిశుద్ధ గ్రంథము. ఇది ఆయన వాక్కు.

కాబట్టి దేవుడు, నిన్ను సమస్త ప్రజలను సృష్టించి మీరు సందేహపడకుండ సంతోషముతో జీవించునట్లు కొన్ని నిబంధనలను అనుగ్రహించెనని నీవు తెలిసికొనియున్నావు. జ్ఞానమును కలిగించునట్లు నీవు తెలిసికొనవలసిన విషయమేమిటి? ఆయన నీ కిచ్చిన నియమములను చదివి వాటిని ఉపయోగించుకొన వలెనని కోరు

చున్నాడు. కొంతమంది బైబిలును బల్లపై నుంచుకొనుటకో లేక పడకపై పెట్టుకొనుటకో, లేక పుస్తకముల అరలో యుంచుకొనుటకో దేవుడు వారికిచ్చినట్లు ప్రవర్తించుదురు. కాని అట్లు చేయుట వలన జ్ఞానము కలుగదు గదా? దానిని ఉపయోగించుట కొరకు దేవుడిచ్చెను.

బైబిలు జ్ఞానము కలుగజేయునట్లు ఎందుకు చదువవలెను? అని ప్రశ్నింతురు. ఎందుకనగా సమస్తమును మర్యాదగాను, క్రమముగాను చేయవలెనని దేవుడు చెప్పెను. "సమస్తమును మర్యాదగాను క్రమముగాను జరుగనియ్యుడి" (1 కొరింథి 14:40). ఆదికాండము 1, 2 అధ్యాయములలోని సృష్టిని గూర్చిన చరిత్రను నీవు చదివినట్లయిన సమస్త సృష్టిని దేవుడు ఎంత క్రమముగా సృష్టించెనో నీవు తెలిసికొనగలవు. ఆ పై వాక్యముల ద్వారాను, ఇంకా చాల కావ్యముల ద్వారాను దేవుడు ఎంత క్రమముగ, జ్ఞానయుక్తముగ దేవుడుండెనో బైబిలు మనకు బోధించుచున్నది. ఆయన బోధలు కఠినమైనవిగ లేవు కాని వాటిని జాగ్రత్తగ చదివినపుడు నిర్దుష్టమైన జ్ఞానము కలుగును.

ఆయన బోధలు సాధారణముగ కొంత వేరుగా యుండును. పాపపు ప్రపంచము ఆ బోధలు చాల విపరీతముగా యున్నవని తలంచును. కాని బైబిలునందు గల ఆజ్ఞలను గూర్చి కొంత సమయము ఆలోచించినట్లయిన, ప్రజలయొక్క సమస్యలు వాటి పరిష్కార మార్గములు చూచినపుడు బైబిలు ఎంత జ్ఞానయుక్తమైనట్టి, సహాయకరమైనట్టి గ్రంథమో తెలియును. కనుక దేవుని వాక్యమును గూర్చి నీవేమి తలంచుచున్నావో, దానిని యెట్లుపయోగించుచున్నావో జాగ్రత్త సుమీ. అది జ్ఞానమును కలుగజేయునని చెప్పుటలో సందేహమున్న యెడల ఈ దిగువ ప్రశ్నలకు సమాధానము నిమ్ము.

మీ దేహములు దేవునికి ఆలయములై యున్నవనే విషయమును మరచి తన శరీరమును, మనసును కూడ మత్తు పానీయములకు లోనై నాశనము చేసికొనిన ఏ యావ్వనుని గూర్చియైన నీ వెరుగుదువా? (1 కొరింధి 2 : 14). అవివాహితయైన తల్లి జారత్వమును విసర్జించవలెననెడి దేవుని ఆజ్ఞను నిషేధించి పాపమునకు లోనైన వ్యక్తిని ఎవరినైనా ఎరుగుదువా? (అ. కా. 15 : 29). బైబిలునందున్న ఆజ్ఞలను అనుసరించుట వలన పాతశాలలో తొందరలకు లోనైన వానిని ఎవరినైనా ఎరుగుదువా? ఎవరూ ఉండి యుండరని తలంచుచున్నాను.

బైబిలును నమ్మి దానిలోని ఆజ్ఞలను గైకొనువారిని చూచి అనేక మంది నవ్వుదురు. బైబిలులోని ఆజ్ఞలను గైకొనుటద్వారా క్రైస్తవులు సుఖప్రదమైన, సంతోషదాయకమైన జీవితములను జీవించుచున్నందుకు సంతోషించవలెను. ప్రస్తుత ప్రపంచమునకు జ్ఞానము కలుగుట కొరకు అవి యివరకే యున్నట్టు వ్రాయబడెను. కాబట్టి జ్ఞానము కలిగి దేవుని మాటకు విధేయత కలిగి యుండుము.

---

## నీవు యేమి పాడుచుంటివో జాగ్రత్త
## (Be Careful what you Sing)

నీవు చదువగలవా? అట్లయితే అందరూ పాడుచుండినపుడు నీవు ఒక పుస్తకము తెచ్చుకొని వారితో కలసి పాడుము. అయితే ఆ పాటల రాగములన్ని నేర్చుకొనుటకు చాల సమయము పట్టును కాని నీవు ఆ పాటలోని మాటలను అనుసరించుము. నీవు చదువలేనట్లయితే బైబిలు తరగతులలో నీవు ఆ పాటలను నేర్చుకొనవచ్చును.

చాల రకముల పాటలున్నవని నీవు యెన్నడూ తలంచి యుండవు. కొన్ని ప్రార్థన గీతములు లేక దేవునికి చేయబడిన ఒప్పంద గీతములు, కొన్ని దేవునికి స్తుతి చెల్లించే పాటలు, కొన్ని క్రైస్తవులు విశ్వాస జీవితమందు స్థిరులుగ యుండునట్లు హెచ్చరించేవి, కొన్ని యేసును వెంబడించుట యందు కలిగే ఆనందమును గూర్చినట్టివి, మరికొన్ని పరలోక రాజ్యమును గూర్చినట్టివి. ఇంకనూ మరి కొన్ని రకముల పాటలు కూడా గలవు.

ఇది యంతయూ యేమి తెలియపరచుచున్న దనగా కొన్ని పాటలు నిజముగా యిప్పుడు నీకు సరిపడినట్టివి కావు. "నేను త్వరలోనే పరలోకములో యుందును, నా యాత్ర ముగియగానే నేను చూతును". ఈ భావము ఒక పాటలోని ఒక కవచము. నీవు త్వరగా పరలోక రాజ్యములో ప్రవేశించాలనే ఆశ నీకుండదని నాకు తెలుసు. అటువంటి పాట నీవు పాడగలవా? ఇది మిగిలిన వారందరూ పాడు చుండినపుడు వారితో కలసి పాడుటకు నీవు బాధపడ నవసరములేదు. ఆ వచనములు నీవు వృద్ధాప్యమునకు వచ్చినపుడు సరిపోవును. నీవు పాడుచున్న పాటలోని వచనములను గూర్చి నీవు జాగ్రత్త వహించుట మంచిదని నా యభిప్రాయము.

నీవు దేవునిని గూర్చి పాడుచున్నపుడు దేవునితో నీవు చేయు ఒప్పందములను గూర్చి పాడుచున్నపుడు ప్రత్యేకమైన జాగ్రత్త కలిగి యుండుట అవసరము. నీవు ఆరాధన చేయునపుడు పాడు కొన్ని పాటలలోని కొన్ని విషయములు పరిశీలించుదము. "నాకు మన విమోచకుడైన యేసు ప్రభువువలె యుండవలెననెడి ఆశ గలదు". "ఇది నా దీర్ఘకాలిక కోరికయు, ప్రార్థనయునని" యున్నది (నిజముగా నీ కోరిక అదియేనా?) అయితే సంతోషముతో ఈ భూలోకము భోగములన్నిటిని విడిచిపెట్టెదను (నిజముగా విడిచిపెట్టెదవా?) "యేసూ నీ పరిశుద్ధ స్వారూప్యము నాకిమ్ము". ఇవి చాల కష్టమైన మాటలుగదా.

నీవు గ్రహించలేని విషయములను పాడుచు అబద్ధికుడవగుదువా
అట్లు కాకుండుటకు నీవు యేమి పాడుచున్నావో ఆ విషయము
గ్రహించుచూ పాడుటకు జాగ్రత్త పడుము. నీవు వాగ్దానము
గూర్చి పాడుచున్నపుడు అవి నీ గురి, గమ్యము అయినంతవర
తొందరలేదు, అయినప్పటికిని నీవు యేమి పాడుచుంటివో ఆ వ
ముల భావమును గ్రహించి పాడుటకు నేర్చుకొనవలసి యున్నది.

ఆరాధనలో జరుగు ప్రతి అంశము కూడ చాల ప్రాము
మైనది. అవి ప్రార్థనలు, వేదవాక్యపఠనము, దైవ వాక్యబోధ
పాటలు, ప్రభురాత్రి భోజనము, కానుకలు మున్నగునవి. కొ
మంది వాటిలో పాల్గొనరు. అది కేవలము పొరబాటు. నీవు బైబి
తరగతిలో పాడుపాటలు లేక జక్కయ్య కథ, పేతురు, యాకో
యోహానుల యొక్క నావను గూర్చిన విషయములు— ఇవి మంచి
కాని నీవు పెద్దవాడవగుచుండినపుడు ఆరాధనలో పాడు పాటలన్ని
యందు పాలు పొందుచుండవలెను.

"నా యాత్మలో నేనెల్లప్పుడూ జీవింపగోరుదును" అనే పా
యున్నది. నిజముగా నీవు యెల్లప్పుడూ జీవింపగోరుచుంటివా! మ
యొక పాట "ప్రభువా! నేను యితరులకు బోధింపగల్గునట్లు నా
బోధించుము". నిజముగానేనా! మరియొక పాట. "యేసు పనివా
కొరకు పిలుచుచున్నాడు. నేనున్నాను. నన్ను పంపుము." నీ
వెళ్లెదవా? "నా యేసును కలిగి యుండుటకు నేను సిగ్గు పడను." నీ
సిగ్గు పడవా! నీకు శక్తి యున్నంత మట్టుకు పాడుము. అయితే నీ
పాడు ప్రతి పాటలోని ప్రతి వచనము గ్రహించుకొని పాడుట
జాగ్రత్త పడుము. ★

---

మీరు ఇంకనూ తెలిసికొనగోరినచో ఈ క్రింది అడ్రసుకు వ్రాయం
క్రీస్తు సంఘము (CHURCH OF CHRIST)
పోస్టుబాక్సు నం. 80, కాకినాడ - 533 001.

# నీవు యేమి ఆలోచించుచుంటివో జాగ్రత్త

## ( Be Careful What You Think )

దేవునికి విధేయత కలిగి యుండుట అనేది కొంత కాలవ్యవధి, ఉద్యోగము వంటిది కాదనే అభిప్రాయము నీకు కలిగినదా? అయితే మంచిది. అది యదార్థమైన విషయమే. దేవుని కుమారుడైన యేసు క్రీస్తును నీవు వెంబడించవలెనని నిశ్చయించుకొని యుంటే, నీ జీవితములో నీవు తీసుకొనే నిర్ణయములను బట్టి జాగ్రత్త. నీవు యేమి ఆలోచించుచుంటివో, ఏమి తలంచుచుంటివో, యేమి చేయుచుంటివో అన్నిటి విషయములోను జాగ్రత్త వహించవలెను. అది అంత తేలికైన విషయమా? కాదు, కానేకాదు. పాపపు జీవితము జీవించుట తేలికా? కాదు. అదికూడ అంత తేలికైన విషయము కాదు. అన్ని సమయములలోను మంచిదానినే చేయుట ఎంత కష్టమైన విషయమో, పొరపాట్లు చేయుటవలన కలిగే ఫలితములు కూడ అంతకంటె చాల కష్టతరమైనవిగా యుండును. అప్పుడు నీ జీవితము యింకా కష్టతరముగా యుండును. నీవు చాల చిన్నగా యుండినపుడే నీవు నీ జీవిత సూత్రములను తెలియజేయు పుస్తకమైన బైబిలు గ్రంధమును చదువుటకు నేర్చుకొనిన యెడల ఆ గ్రంధము నిన్ను నడిపించును.

వేరొక ఎన్నిక యేమైనా యున్నదా? ఏదైనా యొకటి చేయకూడదనే నిశ్చయమునకు రాగలవా? దేవునికి విధేయుడుగా యుండకుండగను, పాపము చేయకూడదనే నిశ్చయించుకొంటివా? కాదు. యేసు ఈ విధంగా చెప్పుచున్నాడు: "నా పక్షమున నుండని వాడు నాకు విరోధి; నాతో కలసి సమకూర్చనివాడు చెదరగొట్టువాడు" (మత్తయి 12 : 30). రెండు అంశములు ఎంచుకొనుటకు నీకున్నవి. నీవు ఏది ఎంచుకొనినను, ఏమి చేయవలెనని తలంచినను సరే. దేవుని కుమారుడైన యేసును వెంబడించు; లేక సాతానును వెంబడించు. నీవు ఏది ఎంచుకొందువో జాగ్రత్త.

నీవు యేసు ప్రభువును వెంబడింప నిశ్చయించు కొనినచో, నీవు యేమి ఆలోచించుచుంటివో జాగ్రత్త. నీవు యేమి చెప్పుచుంటివో, యేమి చేయుదువో కనిపెట్టుకొనవలెను. అట్టి మాదిరిగనే యేమి ఆలోచించుచుంటివో, నీ తలంపుల విషయములో కూడ జాగ్రత్త కలిగి యుండవలెను. బైబిలు ద్వారా నీకు విషయములన్నియు గ్రహింపు కలిగినట్లయిన నీవు చేయబోవు పనుల విషయములో కలతచెంద నవసరములేదు. దేవుడే నీకు సమస్త విషయములను బోధపరచునపుడు, ఆ బోధల ననుసరించుట ద్వారా మిగిలిన విషయములన్నిటికొరకు యేమి చేయవలెనో నీకు తేలికగా గ్రహింపు కలుగును. "మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను మెప్పైనను ఉండిన యెడల, ఏవి సత్యమైనవో, ఏవి ఏవి న్యాయమైనవో ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతి గలవో, వాటిమీద ధ్యాన ముంచుకొనుడి" (ఫిలిప్పి 4 : 8).

ఈ పై వాక్యముద్వారా అనేక విషయములు తెలిసికొన వచ్చును. సత్యమైన వాటి విషయమై నీ ఆలోచన యుండవలెను. సాధారణముగా యదార్థము మాట్లాడనివారి మాటల యెడల ఆసక్తి కలిగి యుండకుండునట్లు అది నీకు సహాయముచేసి నడిపించును. ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో అట్టి వాటిని గూర్చి ఆలోచన కలిగి యుండవలెను. అనగా ఇతరుల యెడల గౌరవము కానట్టి, అవ నమ్మకమైనట్టి విషయములను గూర్చి ఆలోచించుటకు నీవు సమయ మును గడుపకూడదు. ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, అట్టి వాటి విషయములో ఆలోచన కలిగి యుండవలెను. అనగా నీవు ఒక స్నేహితునితో కలసి మరియొక అబ్బాయికి గాని, అమ్మాయికి గాని అగౌరవము కలిగించునట్టిగాని, నిర్దయతో కూడినట్టిగాని పనులు చేయుటకొరకు ఆలోచించ కూడదు.

ఏవి పవిత్రమైనవో, ఏవి ఖ్యాతి గలవో అట్టివాటి విషయమై ఆలోచన గలిగి యుండవలెను. అనగా అసహ్యకరమైన, అసభ్యకర మైన సినిమాలు చూచుట గాని, దూరదర్శిని ప్రదర్శనలు చూచుట గాని, అట్టి అపవిత్రమైన పుస్తకములు చదువుట గాని చేయకూడదు. చివరిగా యితరుల యెడల మంచిని జరిగించుటకు ఆలోచించుకొనుము. వారి యెడల దయ గలిగి, గౌరవము గలిగి యితరులను గూర్చి మంచి చెప్పవలెను. అన్ని మంచి విషయములను గూర్చి నీ ఆలోచన యుండినట్లయిన అది నిన్ను చాల చురుకుగా యుండునట్లు చేయునా? అట్లు నిన్ను చేయునని నా నమ్మకి. సరియైన దానిని చేయుచుండి నపుడు పొరబాటు చేయుటకు సమయముండదు. కాబట్టి నీవేమి ఆలోచించుచుంటివో జాగ్రత్త.

—0—

## నీ భావోద్రేకములను గూర్చి జాగ్రత్త

## (Be Careful How You Feel)

భావోద్రేకములు తెలియకుండానే వచ్చును. ఇది అన్ని సమయ ములలోనూ యదార్థము కాకపోవచ్చును. ఎవడైనా నిన్ను ఒక చెంపపై కొట్టినారనుకొనుము, దానిని గూర్చి నీవేమియు ఆలోచించ నక్కరలేకుండనే నీకు కోపము వచ్చును. నీకు వేదన కలుగును. కోపము, వేదన యనేవి భావోద్రేకములు. ఈ విషయములో నీవు ప్రతిచర్య జరిగింపకమునుపే అవి నీకు కలుగును.

నీకు ఈ అనాలోచితముగా కలుగు భావోద్రేకములను బట్టి నీవు దేవునికి బాధ్యుడవుకాదు. కొన్ని క్షణములపాటు నీవు యేమియు చేయలేవు. అయితే నీ భావోద్రేకములనుబట్టి వాటి తరువాత నీవు

యేమి చేయుదువో జాగ్రత్త. నీవు ఒకవేళ పోట్లాడుటకు వెళ్ళుదు
వేమో, అట్టిదానికి నీవు బాధ్యుడవని జ్ఞాపకముంచుకొనుము.
ఎదుటి వ్యక్తిపై నీవు మనసునందు కోపముంచుకొని అతని ద్వేషించు
చుంటివేమో. అట్టివాటి విషయములో కూడ నీవు బాధ్యతకలిగి
యుంటివని జ్ఞాపకముంచుకొనుము.

కాబట్టి నీ భావోద్రేకముల విషయములో జాగ్రత్త. అవన్నియు
కూడ నీవు కోరకుండగనే వచ్చెడివి కావు. నీ భావములు సరియైనవి
కావచ్చు. తప్పు మార్గములోనివి కావచ్చు. దేవునికి అయిష్టమైన
భావోద్రేకములను నీవు ఆహ్వానించవచ్చు. మరియొక వ్యక్తిపై
ఆగ్రహ ముంచుకొనుటకు నీవు కొంత పని చేయవలసి యున్నదని
నీకు తెలియునా? నీ కిష్టమైన పెంపుడు జంతువుతో ఆడుకొనుట, నీ
స్నేహితులతోగాని, కుటుంబ సభ్యులతోగాని నవ్వులాడుకొనుట,
ఆసక్తికరమైన దూరదర్శిని ప్రోగ్రాము చూచుట, బైబిలు చదువుట
మున్నగున వన్నియు మనసులో యుండే కోపమును తీసివేయును.
కోపము వేదన ఈ భావోద్రేకములను జ్ఞాపకముంచుకొనుటకు కూడ
కొంత పనిచేసి వాటిని తిరిగి నీ హృదయములోనికి ఆహ్వానించుదువు.

నీ హృదయములో నీవు దాచుకొనిన కోపము, అసూయ,
స్వార్థము, మున్నగువాటి విషయములో నీవు బాధ్యత కలిగి యుంటి
వని జ్ఞాపకముంచుకొని జాగ్రత్తపడుము. నీ హృదయములోనికి
కోపము లేక అసూయవంటి భావోద్రేకములు వచ్చుటకు శోధింపబడు
నట్లు నీవెందుకు ఆలోచించుదువు? నీవు సరియైనది చేయుటకు ప్రయ
త్నించుచుండినపుడు సాతాను నిన్ను శోధింపకుండా యెన్నడూ విడిచి
పెట్టడని నీవు తెలుసుకో. నీవు నీ జీవితమును సాతానుకు అప్పగించిన
యెడల వాడు చాల ఆనందించును, గాని నీవు దేవునిని వెంబడించు
చుండినట్లయిన సాతాను యెల్లప్పుడూ నిన్ను శోధించుచునే యుండును.

వాడు నిన్ను తన వైపుకు తీసుకొనవలెనని ప్రయత్నము చేయు చుండును.

కాబట్టి నీవు చెడ్డ భావములను కలిగి యుండకుండునట్లు జాగ్రత్తగ కనిపెట్టుకొనుము. ఈ చెడు భావములు చెడు సినిమాలు చూచుట వలనగాని, చెడ్డపుస్తకములలోని అసభ్యకర పటములు చూచుటవలన గాని నీకు రావచ్చును. ఎవరిమొతలనైనా నీవు నిర్దయగ అపనమ్మకస్థుడవుగ యుండినట్లయిన నీకు సిగ్గుకరమైన భావములు కలుగును. నీది కాని వస్తువు తీసుకొనవలెననెడి తలంపుగాని, లేక యితరుల ఇంటి లోనిది నీవు తీసుకోవలెనను తలంపుగాని యెప్పుడైనా నీకు కలిగినదా? అట్టి విధముగా కలిగియుండి నట్లయితే సాతానుడు నీ చెంతనే యున్నాడు. నీవు సరియైన దానిని, మంచినే ఎంచుకొనుటకు జాగ్రత్త పడుము. లేనిచో సాతాను నిన్ను జయించి తన పక్షముగా మార్చుకొనును.

ఈ పాఠములో నీవు జ్ఞాపక ముంచుకొనవలసిన విషయ మేమనగా నీకు కలుగు తలంపులను గూర్చి గాని లేక భావోద్రేకములను గూర్చి గాని నీవేమియు చేయలేనని యెప్పుడూ చెప్పకూడదు. నీ భావములను, నీ తలంపులను నీవు అదుపులో పెట్టుకొన గలవు. దేవుడు కూడా అదే నీ విషయములో కోరుచున్నాడు. నీవు నీ మనస్సును మంచి తలంపులతో నింపుకొనినట్లయిన నీవు చెడు పనులు చేయుటకు శోధింపబడవు. మత్తయి 5:3-11 లో యేసుప్రభువు నీవు సంతోషముగ యుండుటకొరకు అనేక విధములైన పద్ధతులను తెలియ పరచి యున్నారు. నీమనసులోనికి సంతోషకరమైన తలంపులు రావలెనని కోరుచుంటివా? అది నీ పనియే.

## "రాత్రింతయు శ్రమపడినా...."

సువార్త ప్రకటనోద్యమంలో
వృత్తులు ఉద్యోగాలను విడచి
పురోగమించిన పీచర్లెందరో
తిరోగమిస్తున్నారు నేడెందులకో?

ఆత్మలను పట్టాల్సిన జాలర్లు
స్పాన్సర్లను పడితే దొరుకును డాలర్లు
అనుకుంటూ విసురుతున్నారు వలలు
కానీ; నిండటంలేదు వారి దోనెలు!

యేసుమాట చొప్పున వలలు విసిరి
శిష్యులు పట్టారు విస్తారంగా చేపలు
నిప్పులపై చేపలు-రొట్టె; చప్పున కన్పించాయి
"రండి భోజనం చేయండన్న" ప్రభుని నమ్మండి!

సెల్ఫ్ సపోర్టు అంటే చెదరిపోకండి
అల్ఫా ఓమెగయైనవాడు ఆదుకుంటాడు
ఇష్టపడి పనిచేసిన వాడెప్పుడూ...
నష్టపోక తన నావను నింపుకుంటాడు!

— సామ్యూల్ జాన్ మేడిది, కోణితివాడ

—o—

## వెలుగు కలుగును గాక!
### (Let There Be Light)

దేవుడు సృష్టిని జరిగించుచున్నప్పుడు మొదటి దినాన్న "వెలుగు కమ్మని పలుకగా వెలుగు కలిగెను" (ఆది 1:3). వెలుగు కలుగడం అదే ఆరంభము. వెలుగు అంటే యేమిటి? అది కిరణాలవలె

యుండే ఒక శక్తి అని చెప్పవచ్చును (It is a form of energy that exists in rays). పూర్వకాలపు జ్ఞానియైన యోబును దేవుడొకసారి, "వెలుగు నివసించు చోటునకు పోవు మార్గమేది?" అని ప్రశ్నించాడు (యోబు 35 : 19). వెలుగుకు ఒక మార్గ మున్నదని లేదా వెలుగు ఒక మార్గాన్ని పయనిస్తాదనే సత్యం అందరు ఎరిగిన ఒక ఆశ్చర్యం. వెలుగు కిరణాలు ఎప్పుడు సరళరేఖలోనే (తిన్నగానే) పయనిస్తాయి. కాంతి కిరణాలు సెకనుకు 186000 మైళ్ళు ప్రయాణిస్తాయి అంటే గంటకు 64 కోట్ల మైళ్ళు పయనిస్తాయన్న మాట. సూర్యునినుండి భూమికి వెలుగు చేరడానికి ఎనిమిది నిమిషాల కంటె ఎక్కువ సమయం పడుతుంది. సూర్యుడు భూమికి 9 కోట్ల 30 లక్షల మైళ్ళ దూరంలో యున్నాడు.

దేవుడు చేసినది యావత్తు మంచిగా యుండెను (ఆది 1 : 31). అందులో వెలుగొకటి. వెలుగు చాల మంచిది. ఏలయనగా వెలుగు లేకుండా మనం మేఘాలను, వృక్షాలను, పర్వతాలను, ఆకాశాన్ని, సుందర వనాల్ని, చివరకు ఈ పేజీలోని అక్షరాలనుకూడ చూడలేము. ఏదైనా వస్తువు మనకు కనబడాలంటే వెలుగు కిరణాలు దానిమీద పడాలి. ఎంత ఎక్కువ దానిమీద ప్రసరిస్తే అంతబాగా ఆ వస్తువును మనం చూడగలం. లేదా ఆ కాగితాన్ని చదువగలం.

వెలుగు మంచిది. ఏలయనగా వెలుగు లేకుండా చెట్లు, కూరగాయలు, ఆకు కూరలు పెరగవు. మనకు తినడానికి ఆహారం కూడ దొరకదు. అంతేకాదు మాంసముకూడ మనకు దొరుకదు. మనకు మాంసము కావాలంటే ఆయా జంతువులు పచ్చగడ్డిని మేయాలిగదా. వెలుగు మంచిది. ఏలయనగా మనకు హాని కలిగించు అనేక కీటకాలను క్రిములను అది సంహరిస్తాది. మన ఆరోగ్యాన్ని పాడుచేసే క్రిములు సాధారణంగా త్వరితగతిని చీకటిలో పెరుగుతాయి. ఈ రోజుల్లో

వైద్యులు కాంతి కిరణాల నుపయోగించి మానవులకు ఆపరేష చేయుచున్నారు. నీవు లేసర్ శస్త్రి చికిత్సను గూర్చి విన్నావ దేవుడు వెలుగును కలుగజేసినందున మనం ఆయనకు ఎంత కృ జ్ఞులమై యుండాలో గదా!

—పెయిన్ జాక్స

—o—

## దేవుని చూడ్డానికి కళ్లు సహాయం చేస్తాయి

## (Eyes Help us to See God)

దేవుడున్నాడని నీ కెలా తెలుసు? అని నీ మిత్రుడొకడు నిను ప్రశ్నిస్తే నీ వేమి జవాబిస్తావు? దీనికి వేర్వేరు విధాలుగా జవాబి వచ్చును. ఒక్కోసారి మన శారీరక నిర్మాణ పద్ధతిని బట్టి దేవుని ఉని నిరూపించవచ్చును. అందులో ఒక ఉదాహరణ మానవుని కన్ను.

మానవ నేత్రము ఎంత విచిత్రమైనదంటే అదొక ఆకస్మి సంఘటన వలన కలిగినది కాదనేది నిజం. పరిణామ సిద్ధాంతీకుల అదలా జరిగిందని మనల్ని నమ్మమంటారు. మానవ నేత్రం రంగ లను, నలుపు తెలుపులను కూడ చూడగలదు. దూరముగను దగ్గరగ యున్న వస్తువులను అది ఆటోమేటిక్‌గా చూడగలదు. నిమిషాని 3 నుండి 6 సార్లు కనురెప్పలు కొట్టుకొంటాయి. అవి అట్లు చేయ వలన కళ్లు తడిగా యుంటాయి. శుభ్రపరచబడతాయి. కన్నీళ్లు కూడ నేత్రాలను కడిగి శుభ్రం చేస్తాయి. అంతేకాదు కళ్ళలో యున్న క్రిములను అవి సంహరిస్తాయి. కంటిజబ్బు రాకుండా అవి కాపా తాయి. మన మెదడులో రికార్డయ్యే జ్ఞానములో నూటికి 80 పాళ్లు కంటిద్వారానే రికార్డవుతాది. కన్ను ఆరులక్షల నరాలతో మెదడుకు గంటకు 300 మైళ్ళ స్పీడుతో వర్తమానాలను ఎప్పటి కప్పుడు పంపుతాది. ఒకేసారి 15 లక్షల వివరాలను కన్ను సేకరిస్తాదని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు! ఆ వివరాలన్నీ తర్జన భర్జన చేసి మెద దుకు కళ్లు అందిస్తాయి.

"ప్రతి యిల్లును ఎవరైన ఒకనిచేత కట్టబడును; సమస్తమును ...ట్టినవాడు దేవుడే" యని బైబిలు చెబుతుంది (హెబ్రీ 3:4). ఏదైనా ...క నిర్మాణ పద్ధతి, నమూనా (Design) యున్నదంటే దాని నిర్మాణి ...డు లేదా నమూనాదారుడు (Designer) ఉండి యుంటాడు. ఈ ...శ్వంగాని, జంతువులుగాని, వృక్షాలుగాని, మానవుడుగాని ఎవరి ...కతనయినా నిర్మింపబడి లేదా సృష్టింపబడియుంటే, ఆ నిర్మాణికుడు, ...సృష్టికర్తయైన దేవుడే. నీ కళ్లు నిర్మింపబడిన విధానాన్ని తెలుసుకో. ...వుణ్ణి కనుగొనగలవు.

—బెర్ట్ తామ్సన్.

—o—

## గుంటలో పడిన గొర్రెపిల్ల

## ( A Lamb in a Mud Pit )

ఒక గొర్రెపిల్ల దాని తల్లిని గూర్చిన కథ యిది. పచ్చిక బయలు ...కు ప్రతిరోజు తల్లితో కూడ మేత మేయుటకు ఈ గొర్రెపిల్ల వచ్చేది. ...ని దారిలో పందులు దొర్లాడు ఒక బురదగుంటను చూస్తూ వెళ్లేది. ... గుంటలో పందులు దొర్లాడుట చూస్తుంటే గొర్రెపిల్లకు చాల ...రదాగా యుండేది. అవెంత హాయిగా దొర్లాడుచున్నాయో గదా అని ...నుకొనేది. బాగా ఎండకాస్తు చాల వేడిగా యున్న ఒకరోజు "నేను కూడ ఆ బురద గుంటలో దిగి కాస్సేపు ఆడుకోవద్దా" అని తన తల్లిని అడిగింది. "వద్దు" అని వెంటనే తల్లి జవాబిచ్చింది. ఎందుకు వెళ్ళ కూడదు? వెళ్ళితే పోయేదేముంది? అని గొర్రెపిల్ల తిరిగి ప్రశ్నించింది. "గొర్రెలు బురదలో దొర్లాడవని" తల్లి సీరియస్‌గా జవాబిచ్చింది.

అయితే ఈ జవాబు గొర్రెపిల్లకు నచ్చలేదు. తన తల్లి ఆలోచించకుండానే ఏదో జవాబిచ్చేసింది, తన స్వేచ్ఛను అణగద్రొక్కేసిందని అనుకొన్నది. తల్లి కొంతదూరం అటు వెళ్ళగానే గొర్రెపిల్ల పరుగెత్తికెళ్ళి ఆ బురద గుంటలో దూకేసింది. గుంటలో ఆ బురద ముందు తన కాళ్ళకు, తరువాత తన పొట్టకు, వీపుకు హాయిగా, చల్లగా తాకింది. కావలసినంతసేపది ఆ బురదలో దొర్లాడుచు పందులతో సరదాగా ఆడుకొంది. గాని కొంతసేపటికి తన తల్లి దగ్గరకు పోతే

మంచిపనే తలంపువచ్చి బురదలోనుంచి లేవాలనుకొన్నది గాని
లేక పోయింది. ఆ గుంటలో అది దిగబడిపోయింది! గొర్రెపిల్ల శరీరమ్
నున్న ఉన్ని అంతయు మట్టితో మరీ బరువైపోయి ఇంకా లో
దిగబడిపోయింది. గొర్రెపిల్ల ఏదైతే సరదా అనుకొందో అదే
చెరసాల అయిపోయింది! దాని బుద్ధిహీనతను బట్టి నిర్దాక్షిణ్యంగా
అయిపోయింది! అది ఏహ్యతం, అరవటం, బొబ్బలు పెట్టటం మొ
పెట్టింది. చివరకు ఒక దయగల రైతు వచ్చి దాన్ని బయటి
రక్షించాడు.

ఆ రైతు దాన్ని శుభ్రంగా కడిగి తిరిగి గొర్రెల మంద
చేర్చాడు. తల్లి ఆ గొర్రెపిల్లను చూచి, "గొర్రెలు బురదలో
టవు అని జ్ఞాపకముంచుకో" అని మరల చెప్పింది! పాపము అటువం
మనం అనుకొన్నప్పుడల్లా సరదాగా కాలక్షేపం చేయటం చాల తే
పిస్తాది. గాని అట్లు కానేకాదు! అల్పకాలం పాపభోగం! మన భో
మన బందీ గృహం అవుతాది. క్రైస్తవులు పాపపు బురద
దొర్లాటరు! (2 పేతురు 2:14-22).

---


*From*
SATYA WAKKU
P.O. Box 80
KAKINADA 533 001


No.

To
.........................................
.........................................
.........................................
.........................................